# త్రినేత్రం న్యూస్

TRINETHRAM NEWS E-Paper

The Secret Eye Reveals Truth



విలేకరులు కావలెను

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లలో, త్రినేత్రం న్యూస్ లో పనిచేయడానికి నియోజకవర్గ ఇంచార్జిలు, మండలాల వారీగా విలేకర్లు కావలెను

CONTACT US : 9542387989




## రేవంత్ కు రాహుల్ కీలక బాధ్యతలు..!!



హైదరాబాద్- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ హైకమాండ్ బిగ్ టాస్క్ అప్పగించింది. దావోస్ టూర్ నుంచి వస్తూనే రేవంత్ ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలోకి దిగనున్నారు. ఢిల్లీలో ప్రచారం కోసం రేవంత్ ను కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ గా ఎంపిక చేసింది. మొత్తం 40 మందితో జాబితా విడుద ల చేసింది. తాజాగా ఢిల్లీ ఎన్నికలకు సంబంధించిన రెండు కీలక హామీలను రేవంత్ పీసీసీ చీఫ్ తో కలిసి ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో, గ్యారంటీల ప్రచార బాధ్యతలను రేవంత్ కు అప్పగించారు. ఢిల్లీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసు కుంది. ఆప్ తో పొత్తు లేకపోయినా అక్కడ గెలుపు పైన నమ్మకం పెట్టుకుంది. ఆప్ పైన ప్రజా వ్యతిరేకత ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక, బీజేపీ సైతం తమ వంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే మూడు ప్రధాన పార్టీలు ఓటర్లకు తమ హామీలు గుప్పించారు. మేనిఫెస్టోలు ప్రకటించాయి. కాగా, కాంగ్రెస్ అయిదు ప్రధాన గ్యారంటీలనే ఎన్నికల ప్రచార అస్త్రాలుగా మార్చుకుంది. తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ ఢిల్లీ పీసీసీ చీఫ్ తో కలిసి తాము అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండ ర్ ఇస్తామని.. పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే బాధ్యత తదనేనని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేస్తున్నామని రేవంత్ చెప్పుకొచ్చారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరిని ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఏపీ- తెలంగాణకు చెందిన పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి నియమిస్తోంది. తాజాగా పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సోనియా, రాహుల్, ఖర్గే, ప్రియాంకతో సహా మొత్తం 40 మంది వరకు ఉన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోనూ రేవంత్ ను స్టార్ క్యాంపెయినర్ గా కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించింది. ఇక, ఇప్పుడు ఢిల్లీలో గ్యారంటీల గురించి ప్రచారం చేయటంతో పాటుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని రాహుల్ నిర్దేశించారు. దీంతో, ఇప్పుడు ఢిల్లీ వేదికగా రేవంత్ పార్టీ కోసం ప్రచారం చేయనున్నారు.

## తెలంగాణలోనూ కూటమి విస్తరణ పైన చంద్రబాబు, పవన్ తో అమిత్ షా చర్చ

- **తెలంగాణలోనూ కూటమి, టార్గెట్ ఫిక్స్ - తాజా నిర్ణయం..!?**



ఏపీలో కూటమి తెలంగాణలోనూ కొనసాగనుంది. ఈ మేరకు ప్రతిపాదనలు తెర మీదకు వచ్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఏపీ సీఎం చంద్రబాబు విందు ఇచ్చారు. ఈ సమ యంలో జరిగిన చర్చల్లో తెలంగాణలోనూ కూటమి విస్తరణ పైన చంద్రబాబు, పవన్ తో అమిత్ షా చర్చ చేసారు. ఇందుకు సానుకూలత కనిపించింది. దీంతో, మరోసారి ఢిల్లీ వేదికగా చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ అయినట్లు సమా చారం. తెలంగాణలోనూ కలుద్దాం ఏపీ పర్యటనకు వచ్చిన అమిత్‌షా కు సీఎం చంద్రబాబు తన నివాసంలో విందు ఏర్పాటు చేసారు. డిప్యూటీ సీఎం పవన్‌తో సహా బండి సంజయ్, పురందే శ్వరి పలువురు మంత్రులు ఈ విందు కు హాజరయ్యారు. ఈ సమయంలో పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయి. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తిరిగి కోలుకోవడానికి కేంద్రం ఉదారంగా సాయం చేయడం పట్ల అమిత్ షాకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పురోగతిని ఆయనకు వివరించారు. రాష్ట్రంలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర బాగా వెనకబడిన ప్రాంతాలని, వాటిని అభివృద్ధి పథంలోకి తేవ డానికి పోలవరం- బనకచర్ల అంతర్గత నదుల అనుసంధానం ప్రాజెక్టు ఎంతో కీలకమని ఆయనకు చంద్రబాబు చెప్పుకొ చ్చారు."అమిత్ షాతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కీలక భేటీ" టార్గెట్ ఫిక్స్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా దీనికి సాయం చేయాలని కోరారు. విభజన చట్టంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఆయనకు వివరించి త్వరగా సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితి గురించి వారి మధ్య చర్చకు వచ్చింది. తెలంగాణలోనూ బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పనిచేయడంపై చర్చించారు. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలు అక్కడ జరగనుండటంతో ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్లాలనే అంశం పైన వీరి మధ్య చర్చ కు వచ్చినట్లు తెలుస్తోంది. గ్రేటర్ ఎన్నికల్లో కూటమి గా కొనసాగితే గెలుపు ఖాయమనే అంచనా వ్యక్తం అయినట్లు సమాచారం. దీంతో, తెలంగాణలో కూటమి కొనసాగింపు పైన ఢిల్లీ వేదికగా త్వరలో సమావేశమై నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. డీ లిమిటేషన్ పైనా ఇదే భేటీలో జమిలి ఎన్నికల ప్రస్తావన వచ్చినట్లు సమాచారం. అదే విధంగా జమిలికి ముందుగా మహిళా రిజర్వేషన్ కోసం పార్లమెంట్ సీట్ల పెంపు.. ఎన్డీఏ సమన్వయం గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఏపీలో వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి చేరికలు.. రాజ్యసభ స్థానాల అంశం పైన ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చిందని చెబుతు న్నారు. అదే విధంగా ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను చంద్రబాబు కోరారు. ఆయన తప్పనిసరిగా ఇవ్వాల్సిన వ్యక్తి అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాను దానిపై ఒక లేఖను కూడా ఇచ్చానని పురందేశ్వరి ఆయనకు చెప్పారు. ఇక.. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ గన్నవరంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ క్యాంప్‌లను అమిత్ షా ప్రారంభిస్తారు.

## జగన్ పై అమిత్ షా ఆరా - నియోజకవర్గాల పెంపు..!!



ఏపీలో రాజకీయ సమీకరణాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి పార్టీలు జగన్ లక్ష్యంగా రాజకీయ వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కేంద్ర జమిలి ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్న వేళ ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన పైన ఫోకస్ చేస్తోంది. తాజాగా అమిత్ షా కు చంద్రబాబు ఇచ్చిన విందు సమావేశంలో మహిళా రిజర్వేషన్ అమలు.. నియోజకవర్గాల పెంపు అంశం చర్చ కు వచ్చింది. అదే సమయంలో అమిత్ షా మాజీ సీఎం జగన్ గురించి ఆరా తీయటం ఆసక్తి కరంగా మారింది. జగన్ పై ఆరా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏపీ పర్యటనకు వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన నివాసం లో అమిత్ షాకు విందు ఇచ్చారు. ఈ సమయంలో చంద్రబాబుతో అమిత్ షా అనేక అంశాల పైన చర్చించారు. జగన్ గురించి ఆరా తీసినట్లు తెలుస్తోంది. చంద్రబాబు నివాసం నుంచి ఇంద్రకీలాద్రి కనిపిస్తుండటం పైన అమిత్ షా ఆసక్తిగా గమనించారు. అదే సమయంలో జగన్ నివాసాలు.. రుషికొండ నిర్మాణం గురించి చర్చకు వచ్చింది. బెంగళూరులో జగన్ నివాసం గురించి లోకేష్ వివరించారు. జగన్ ప్రజల్లో తిరుగుతున్నారా అంటూ షా ప్రశ్నించారు. అందుకు బదులుగా ఎక్కువగా బెంగళూరులోనే ఉంటూ, అప్పుడప్పుడూ వచ్చి ప్రకటనలు మాత్రం ఇస్తున్నారని లోకేశ్ వివరించారు. సమస్యల ప్రస్తావన అంతరాష్ట్ర నదీ జలాల సమస్యలు ఉన్నాయా అని అమిత్ షా ప్రశ్నించారు. దీనికి స్పందనగా ప్రస్తుతానికి అలాంటివి ఏమీ లేవని.. కానీ, కృష్ణానదికి సంబంధించే వివాదాలు తలెత్తే అవకాశం ఉందని సీఎం వివరించినట్లు తెలిసింది. ఎన్టీఆర్ కు భారత రత్న గురించి చర్చకు వచ్చిన సమయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఎన్నాళ్లు పనిచేశా రని అమిత్‌షా ఆరా తీశారు. కాంగ్రెస్‌కు తరుచూ ముఖ్యమంత్రులను మార్చే సంస్కృతి ఉంది కదా అలాంటప్పుడు ఇక్కడ ఎక్కువకాలం ఎవరు పనిచేశారని అడగ్గా కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్కువ కాలం పనిచేయగా ఆ తర్వాత రాజశేఖర్‌రెడ్డి ఆరేళ్లు సీఎంగా ఉన్నారని చంద్రబాబు బదులిచ్చారు.

## ఎలాంటి జాబితా రెడీ కాలేదు : భట్టి విక్రమార్క



హైదరాబాద్- రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి లిస్ట్ తయారు కాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏ లిస్ట్ అయినా గ్రామాల్లోనే తయా రవుతుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్ల పాడులో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు.రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరి సమక్షంలోనే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా లబ్ధి దారులను ఎంపిక చేస్తా రని చెప్పారు. వ్యవ సాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు ఇచ్చామని చెప్పారు. ఈ నెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తారని పునరుద్ఘాటించారు.

## కామారెడ్డి జిల్లాలో నకిలీ నోట్ల కలకలం

గాంధారి, జనవరి 19: కామారెడ్డి జిల్లా గాం ధారి మండలం చద్మల్‌తండాలో నకిలీ 500 రూపాయల నోట్లు కలకలం రేపాయి. ఈ ఘ టన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చద్మల్ తండాలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో కానుకలు, వివరాలు సమర్పిస్తారు. ఆ డబ్బులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తండాలో అవసరం ఉన్న వారికి వడ్డీకి ఇస్తారు. కమిటీలోని ఓ బాధ్యుడు ఉత్స వాల అనంతరం వడ్డీకి ఇచ్చి, తిరిగి జాతర సందర్భంగా వాటిని తీసుకుంటాడు.సుమారు రూ.కోటి వరకు ఆలయ డబ్బులు ఉన్నట్లు స మాచారం. ఈ ఏడాది కూడా జాతర అనం తరం డబ్బులను తండాలో అవసరం ఉన్న పలువురికి వడ్డీకి ఇచ్చారు. ప్రతి ఐదు వందల నోట్ల కట్టలో మూడు, నాలుగు నకిలీ నోట్లు ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ విషయమై పలువురు బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కాగా తండాలోని పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

## ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్




మెట్‌పల్లి, జనవరి 19: మార్టిగేజ్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం లంచం తీసుకుంటూ ఏసీబీ(ACB) అధికారులకు పట్టుబడిన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిఫొద్దీన్‌ను సస్పెండ్ చేస్తూ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో అదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ బాల్‌సింగ్‌కు సబ్ రిజిస్ట్రార్‌గా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. కాగా, ఐడీ లాక్ చేయడంతో శు క్రవారం మధ్యాహ్నం నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది.ఈ క్రమంలో జూనియర్ అసిస్టెంట్‌కు బదులుగా ఆ శాఖ కరీంనగర్ డీఐజీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ భాస్కర్‌ను ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సోమవారం ఆయన విధుల్లో చేరనుండగా, రెండు రోజులుగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొత్త ఐడీ అప్‌డేట్‌తో తిరిగి కొనసాగనుంది.

## రైతు సోదరులారా ఆత్మహత్యలు చేసుకోకండి..

### హరీశ్‌రావు విజ్ఞప్తి



హైదరాబాద్-ఆదిలాబాద్ జిల్లాలో 24 గంటలు గడవకముందే రుణభారంతో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్యాంకుల వేధింపులతో ఆత్మహ త్యలు చేసుకుంటున్న రైతుల చావులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నా రని నిలదీశారు.రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రైతులకు భరోసా కల్పిం చడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలిపారు. వరుసగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని.. అలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇప్పటి వరకు మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాడని హరీశ్‌రావు విమర్శించారు. గతంలో రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టు చేసి, పోలీస్ యాక్ట్ (30 Act) పేరుతో జిల్లాలో నిరస నలు, ఆందోళనలు చేయొ ద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కారని విమర్శిం చారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగిపోతు న్నారని అన్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పులు తెస్తున్నారని.. ఆ అప్పులు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అని మభ్య పెట్టి.. 500 బోనస్ అని మోసం చేసి.. పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ దురవస్థ వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు.

# 75 సంవత్సరాలు గడుస్తున్న పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు కాలేదు

- దళిత వర్గాలకు రక్షణ భారత రాజ్యాంగం
- 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపూరిపులేందర్
- దేశ ప్రజలందరి సమానత్వం కోసమే నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారని
- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ



గోదావరిఖని త్రినేత్రం న్యూస్ ప్రతినిధి
రామగుండం మాజీ శాసనసభ్యులు టిఎస్ఆర్టిసి మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు, భారత రాజ్యాంగం ఆమోదం పొంది75 సంవత్సరాలు పూర్తవుతున్న దేశ ప్రజలందరికీ పూర్తిస్థాయిలో రాజ్యాంగ ఫలాలు అందలేదని రాజ్యాంగం అమలు కాలేదని ఆయన ఆవేదన చెందారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో,చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సోమారపు సత్యనారాయణ, 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం,మాట్లాడారు, ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడానికి ఎంతో శ్రమించారని వారి యొక్క కృషి ఫలితమే ఈరోజు భారతదేశంలో అన్ని వర్గాలకు హక్కులు కల్పించబడ్డాయి అన్నారు, దళిత అనగారిన వర్గాలు ఆర్థికంగా సమానత్వంగా ఎదిగేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు, రాజ్యాంగం అమలు కోసం కృషి చేయాలి అన్నారు, 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ మాట్లాడారు దేశంలోని దళితులకు రక్షణగా బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఉందన్నారు అన్ని రంగాల్లో ఎదిగేందుకు దళిత అనగారిన వర్గాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగాతీసుకోవాలని అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ ల నేతృత్వంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన జ్ఞానమాల కార్యక్రమంలో, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మధ్యప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరిని, కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథులు, పులి మోహన్, గొర్రె రమేష్, సింగరేణి ఏజీఎం, మహేష్, మొలుగూరి వీరయ్య, ఆర్నకొండ వెంకటేశ్వర్లు, కొంకటి లక్ష్మణ్ మంతెన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య, కందుకూరి రాజారత్నం, ఎం ఏ కరీం, శనిగరపు చంద్రశేఖర్ పలువురు అభినందించారు, ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సలహాదారులు పులిమోహన్, హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి, మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు,ప్రముఖ కార్మిక నాయకుడు మొలుగూరి వీరయ్య, మాజీ కార్పొరేటర్ ములుకుంట్ల కృష్ణస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కోకన్వీనర్ గొర్రె నర్సింగరావు, జిల్లా కో కన్వీనర్లు గద్దల శశిభూషణ్,పోగుల రంగయ్య, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి దొమ్మటి శేఖర్,, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఏ, కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు కాశిపాక రాజమౌళి, ఇనుముల రాజమౌళి, రామగుండం మండల సీనియర్ నాయకులు, ఉప్పులేటి పవన్ కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు పెరిక రవి, డాక్టర్ కొండ్ర దాస్, కలువల మహేందర్ ఆసర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి త్రినేత్రం న్యూస్
రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఆలంపల్లి ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్క రించారు. వికారా బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించరు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఆర్ కృష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షులు కిరణ్ కుమార్ ముదిరాజ్ అడ్వకేట్, సాయిలు ముది రాజ్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే TRR



వికారాబాద్ జిల్లా ప్రతినిధి త్రినేత్రం న్యూస్
దోమమండలం కిష్టాపూర్ గ్రామంలో శ్రీపోచమ్మ అమ్మవారి తృతీయ బోనాల ఉత్సవాల్లో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని అమ్మ వారిని వేడుకున్నారు.

## సి.పి.ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో.




కుక్కునూరు మండలం:(త్రినేత్రం న్యూస్) విలేఖరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, కుక్కునూరు మండల మెయిన్ రోడ్డు నిర్మాణం మధ్యలో అర్ధ రంతంగా ఆగిపోవడం జరిగింది. దాదాపు 40 కిలోమీటర్ల వరకురోడ్డు పనులు జరగవలసి ఉంది.వాహ నదారులు, ప్రజలు రోడ్డుపై నడవాలన్నా, ప్రయాణం చేసిన దుమ్ము ధూళికిఎదుట వాహనం మరియు మనుషులు కనిపించే పరిస్థితిలో లేదు. ఇలా ఉండడంవల్ల ప్రమాదా లు జరుగుతున్నాయి. ప్రభుత్వ అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని ఈరోజు సి.పి.ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టడం జరిగింది. తక్షణమే ఉమ్మడి కూటమి ప్రభుత్వం పట్టించుకోని త్వరగా రోడ్డును వెయ్యాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యం.వెంకట చారి,జిల్లా కమిటీ సభ్యులు కూరాకుల బాబురావు, మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి .రమణయ్య, సోడే నాగు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ పూర్తి న్యాయం చేస్తా



ఏలూరు జిల్లా:( త్రినేత్రం న్యూస్) ఇంచార్జ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పోలవరం నియోజకవర్గం, జీలుగుమిల్లి మండలం దైన మిక్ శాసనసభ్యులు చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో వెలేరుపాడు మండలానికి చెందిన ఉమ్మడి కూటమి నాయకులు కలవడం జరిగింది. సమ స్యలకు సంబంధించి వినతి పత్రాలను అందజే శారు. వెంటనే పరిష్కార దిశ గా చూపుతానని తెలిపారు. ఆర్ మరియు ఆర్ ప్యాకేసి పడిన గ్రామాల్లో త్వర లోనేఅధికారులు, నాయకులతో గ్రామసభలు నిర్వహిస్తానని అనడం జరిగింది.

## కిడ్నాప్ కలకలం



వెస్ట్‌గోదావరి జిల్లా: (త్రినేత్రం న్యూస్): ఇంచార్జ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , భీమ వరం పట్టణానికి చెందిన విశ్వనాథ వెంకట సత్యనారా యణ తేదీ 18/01/2025 న అనగా శనివారం సా యం త్రం 6 గంటలకు టూ టౌన్ రైల్వే స్టేషన్లో కిడ్నాప్ అయ్యారు. వివరాల్లోకి వెళితే తన తల్లిదండ్రులను భీమవరం నుండి హైదరాబాదు పంపించటకు రైల్వే స్టేషన్ వద్దకు కారులో తీసుకొని వెళ్లడం జరిగింది. కారు వద్ద ఒక్కడే ఉండి.తన కుమా కురుడును వారి తల్లిదండ్రులను రైలు ఎక్కియమని చెప్పడం జరిగింది. వాళ్ల ముగ్గురు స్టేషన్ లోకి వెళ్ళగా ఈలోపు సత్యనారాయణ ను కిడ్నాప్ చేశారు. ఇతను రొ య్యల వ్యాపారి. గతంలో బకాయిలు ఎవరికైతే ఇవ్వాలో వాళ్లకి ఇవ్వలేదని, తేలింది. మాజీ ఎంపీ నందిగామ సురేష్ వాళ్ల అనుచరులకు కూడా బకాయి లు చెల్లించాలని ప్రజలు అంటున్నారు. తల్లిదండ్రులు మరియు కు మారుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అనంతరం పోలీసులు గాలించగా తన కారును తాడేపల్లిగూడెం వైపు వెళ్లినట్లు సమాచారం తెలిపారు. ఎవరికి ఎంత బకాయిలుచెల్లించాలో, అనేది సత్యనారాయణ దొరికితే తెలుస్తుందని అన్నారు.

# చిత్తూరు ఎంపీని అభినందించిన పెనుమూరు టిడిపి నాయకులు.

త్రినేత్రం న్యూస్ పెనుమూరు పెనుమూరు ఇంచార్జ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిత్తూరు పార్లమెంట్ సమగ్ర అభివృద్ధిలో రెండవ స్థానంలో నిలపడం పట్ల కృషి చేసిన చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు మల్ల ప్రసాద్ రావు ని అభినందించిన పెనుమూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు పెద్దినేని రుద్రయ్య నాయుడు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు ఎంపీ వల్ల పాకాల రైల్వే జంక్షన్ నందు రైల్వే కోచ్ డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఏర్పాటు చేయడానికి కృషి చేయడం, చిత్తూరు జిల్లా నిరుద్యోగ యువత కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో చిన్న మధ్య తరహా పరిశ్రమ ఏర్పాటు కృషి చేయడం, అలాగే చిత్తూరు కుప్పం రైల్వే స్టేషన్ ల ఆధునీకరణకు నిధులు మంజూరు చేయించడం, మామిడిరైతుల కోసం మామిడి బోర్డ్ ఏర్పాటుకు చొరవ తీసుకోవడం పట్ల ఆయన కృషి అభినందనీయం. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్



కార్యదర్శి తలారి రెడ్డప్ప బిసి సెల్ అధ్యక్షులు అశోక్ మండల ఉపాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి మాజీ సర్పంచ్ గంగాధర్ పాల్గొన్నారు.

# శెట్టి గోపాలకృష్ణ పార్థివ దేహాన్ని నివాళర్పించిన ఆర్టీసి విజయ నగరం రీజినల్ చైర్మన్ సివేరి దొన్నుదొర

అరకులోయ, త్రినేత్రం న్యూస్ ఛానల్ రిపోర్టర్, జనవరి 20:అరకువేలి మండలం మాదాల పంచాయితీ మాదల గ్రామానికి చెందిన కి" శెట్టి గోపాలకృష్ణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు కెజిహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన శెట్టి గోపాలకృష్ణ పార్థీవ దేహాన్ని నివాళఆర్పించిన అరకువేలి నియోజకవర్గ ఇంచార్జి సివేరి దొన్నుదొర. దొన్నుదొర మాట్లాడుతూ ప్రజల మధ్య రాజకీయంగా నడిచే నాయకుడు నేడు మన మధ్య లేకపోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తన ఆత్మకు శాంతి చేకూరా లని కోరుకుంటున్నాను. వారి కుటుంబానికి ఓదార్చిన ధైర్యాన్ని నిచ్చిన దొన్నుదొరతో పాటు, చిన్నగుండు, శ్యామ్, వెంకటరావు, సుంకరి జంపన్న ,గెన్ను తదితరులు పాల్గొని పార్థీవ దేహాన్ని నివాళర్పించారు.



# సొంత వారి హననం ఇంకా యెంత కాలం

- గిరిజన నాయకుడు అప్పలరాజు దొర

అల్లూరి సీతారామరాజు జిల్లా:త్రినేత్రం న్యూస్, జనవరి 20.
దండకారణ్యంలో మారణకాండ దృష్టిలో ఉంచుకొని ఆదివాసి నాయకుడూ తన అవేదనను పత్రిక ముఖంగా వెళ్ళబుచ్చారు. ఎదుటి మనిషి ప్రాణం తీసే హక్కు ఎవరికీ లేదు. ఒకరు ఉద్యోగ ధర్మం అని ప్రాణం తీస్తున్నారు. ఇంకొకరు ప్రజల తరఫున పోరా టం చేస్తున్నామని ప్రాణాలు తీస్తున్నారు. ఈ ఇద్దరి మధ్యన దండ కారణ్యంలో ఉన్న గూడాలు, తండాలు, మరియు ఓటుతో ఎన్నుకో బడిన ప్రజాప్రతినిదులు నలిగిపోతున్నారు. ఒకపక్క ఆదివాసులు అభివృద్ధి అడ్డుకుంటున్నందుకు ఎన్కొంటర్ చేస్తున్నామని చెప్తు న్నారు. ఇంకొకరు పచ్చని పకృతిని కార్పొరేట్ సంస్థలకు పంచి పెడుతున్నారని దీనివల్ల ఆదివాసులకు నష్టం కలుగుతుందని అందుకే ఈ మారణకాండ అని మరికొందరు. ఈ ఇద్దరి మధ్యన నలిగిపోయింది పేద గిరిజనప్రజలు ఇప్పటికైనా ఈ మారణ కాండను ఆపి అమాయక గిరిజన ప్రాణాలు కాపాడండి. ఎన్కొం టర్ అవుతున్న ప్రాంతంలో గూడెంలో ఉన్న గిరిజనులు ఏవిధంగా నలిగిపోతున్నారో ఒక్కరోజైనా



పోలీసులు గాని మావోయిస్టులు గాని ఆ పేద ప్రజలు యొక్క ఇబ్బందిని వీడియోల రూపంలో బయట పెట్టలేదు. అడవిలో తుపాకి శబ్దాలు ఆపండి విలువైన ప్రాణాలును కాపాడండి, అంటూ గిరిజన సంఘం నాయకుడు అప్పలరాజు ప్రభుత్వాన్ని,విజ్ఞప్తి చేశారు.

## మన తిరువూరు- మన కొలికపూడి కార్యక్రమం



తిరువూరు:( త్రినేత్రం న్యూస్): విలేఖరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు పట్టణంలో17వావార్డులో కొనసాగుతున్న మన తిరువూరు– మన కొలికపూడి కార్యక్ర మం. వార్డులో ఉన్న ప్రజలను కలిసి వారికి ఏ సమస్యలు ఉన్నాయని తెలుసుకుంటున్న శాసనసభ్యులు. కొంతమంది మాకు మంచినీటి సరఫరా సదుపాయం లేదని డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని రోడ్లు కూడా కావాలని వినతి పత్రాలు అందజేయడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు ఆ ఆ వినతి పత్రాలను చూసి మీ సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే డ్రైనేజీలను బాగు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సూచించటం జరిగింది.

## కిడ్నాప్ కలకలం




వెస్ట్ గోదావరి జిల్లా: (త్రినేత్రం న్యూస్): ఇంచార్జ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భీమవరం పట్టణానికి చెందిన విశ్వనాథ వెంకట సత్యనారాయణ తేదీ 18/01/2025 న అనగా శనివారం సాయంత్రం 6 గంటలకు టూ టౌన్ రైల్వే స్టేషన్లో కిడ్నాప్ అ య్యారు. వివరాల్లోకి వెళితే తన తల్లిదండ్రులను భీమవరం నుండి హైదరా బాదు పంపించటకు రైల్వే స్టేషన్ వద్దకు కారులో తీసుకొని వెళ్లడం జరిగింది. కారు వద్ద ఒక్కడే ఉండి. తన కుమా కురుడును వారి తల్లిదండ్రులను రైలు ఎక్కియమని చెప్పడం జరిగింది. వాళ్ల ముగ్గురు స్టేషన్ లోకి వెళ్ళగా ఈలోపు సత్యనారాయణ ను కిడ్నాప్ చేశారు. ఇతను రొయ్యల వ్యాపారి. గతంలో బకాయిలు ఎవరికైతే ఇవ్వాలో వాళ్లకి ఇవ్వలేదని , తేలింది. మాజీ ఎంపీ నందిగామ సురేష్ మరియు వాళ్ల అనుచరులకు కూడా బకాయిలు చెల్లించాలని ప్రజలు అంటున్నారు. తల్లిదండ్రులు మరియు కుమారుడు పోలీస్ స్టేషన్లోఫిర్యాదు చేశారు అనంతరం పోలీసులు గాలించగా తన కారును తాడేపల్లిగూడెం వైపు వెళ్లినట్లు సమాచారం తెలిపారు. ఎవరికి ఎంత బకాయిలు చెల్లించాలో, అనేది సత్యనారాయణ దొరికితే తెలుస్తుందని అన్నారు.

## తప్పుపడుతున్న ఉద్యోగ సంఘాలు




కృష్ణాజిల్లా: (త్రినేత్రం న్యూస్)బీ ఇంచార్జ్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, , గ్రామ, వార్డు సచి వలయాల హేతుబద్ధీకరణ జరిగింది. రేషన్ లైజేషన్ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపై పునరాలోచన చెయ్యాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. మల్టీపర్పస్ ఉద్యోగులు అనే పేరుతో వినియోగించుకోవడం సరికాదు అనేది వారి ఆలోచన. దీనివల్ల తీవ్రమైన పని భారం పెరిగే అవకాశం ఉందని చెప్పారు.

త్రినేత్రం న్యూస్
TRINETHRAM NEWS E-Paper

# తాగునీటి కోసం రోడ్డు ఎక్కిన గిరిజనులు

- కనీసం మంచి నీరు కోసం ఇబ్బందులు పడుతున్నా మహిళలు.

అల్లూరి జిల్లా అరకులోయ:త్రినేత్రం న్యూస్, జనవరి 20.
అరకువేలి మండలం బస్కి పంచాయతీ కొంత్రాయిగుడ గ్రామంలో రోజురోజుకి మంచి నీరు సమస్య తీవ్రంగా పెరుగుతుంది. కొంత్రాయిగుడ గ్రామస్తులు సిపిఎం పార్టీ నాయకులు కలిసి మంచినీరు సమస్య తక్షణమే పరిష్కారం చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ నాయకులు సమర్ది బాబురావు కొర్రాగూడ క్లస్టర్ పెసా కార్యదర్శి కొర్రా దేవన్న మాట్లాడుతూ, కొంతరైగూడ గ్రామంలో సుదీర్ఘకాలంగా మంచినీరు సమస్య పరిష్కారం చేయాలని గతంలో అనేక పోరాటాలు ఆందోళన నిరసన కార్యక్రమాలు చేసిన ఫలితంగా బోరు మంజూరు చేయాలని అయింది. పంచాయితీ పరిధిలో తీవ్రమైన మంచినీరు సమస్య ఉన్న కొంత్రాయిగుడలో ఈరోజు వరకు సమస్య పరిష్కారం చేయకపోవడానికి పాలకుల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం ధోరణి వల్లే సమస్యకు పరిష్కారం దొరకడం లేదని అన్నారు. బోరు తవ్వి సంవత్సరం గడుస్తున్న ఈరోజు వరకు మంచినీరు సమస్య పరిష్కారం చేయకపోవడం దారుణం అన్నారు. ఇట్టి సమస్య పరిష్కా రానికి తక్షణమే విద్యుత్ ట్రాన్స్ఫారం మంజూరు చేసి పివిటిజి గ్రామం అయిన కొంత్రాయిగుడలో మంచినీరు శాశ్వతంగా సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.నీటీ ఎద్దడి నివారణకు పాలకులు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని అన్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉండడం వలన అనేక జబ్బులకు గురై ఇబ్బంది పడుతున్నామని అన్నారు. సత్వరమే నీటి సమస్య పరిష్కారం చేయని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెసా కమిటీ కొర్రగూడ క్లస్టర్ కార్యదర్శి కొర్రా దేవన్న సిపిఎం పార్టీ బస్కి పంచాయితీ నాయకులు సమర్ది బాబురావు,కొర్రా సుబ్బారావు , సమర్ది.దాసు, సమర్ది .చంప, సమర్ది కలిమ సమర్ది పూర్ణిమ సమర్ది నాగమణి కిల్లో జయంతి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## విజయత్సవంగా పారా గ్లైడింగ్
(ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్ )



అల్లూరిజిల్లా అరకులోయ త్రినేత్రం న్యూస్. జనవరి 20:
ప్రముఖ పర్యట కేంద్రం మాడగడ సన్రైజ్ పాయింట్ వద్ద ప్రయోగాత్మకంగా నిర్వహించిన పారాగ్లైడింగ్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం హిమాచల్ ప్రదేశ్ ఆరెంజ్ పారా గ్లెడింగ్ స్కూల్ పైలట్ శిక్షకులు విజయ్ సోనీ నేతృత్వంలో పారా గ్లైడింగ్ ట్రైనీ అలిషా విజయవంతంగా నిర్వహించారని చెప్పారు. విజయ్ సోనీ మాట్లాడుతూ మాడగడ ప్రాంతం పారా గ్లైడింగ్ కు అత్యంత అనుకూలంగా ఉందన్నారు. పర్యాటకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చెప్పారు. అరుకు చలి ఉత్సవం సందర్భంగా పెరా ఏర్పాటు చేస్తున్నామని పి.వో చెప్పారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్



మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో ఈరోజు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి మిర్చి కోతలకు వెళ్లే రైతు కూలీ కార్మికుల కోసం పరిమితికి మించి ఆటోలో కూలీలను ఎక్కించుకోవద్దని ప్రమాదాలకు కారణం కావద్దని ఈ సమస్యకు పరిష్కారంగా మార్కాపురం వెహికల్ ఇన్స్పెక్టర్ తో మరియు మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ తో సమావేశం ఏర్పాటు చేసి మిర్చి కోతలకు వెళ్లే కార్మికులందరికీ కోసం రేపు ఉదయం ఎనిమిది గంటలకుఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామని శ్రీనివాస థియేటర్ వద్ద కాలేజీ రోడ్డు రాఘవేంద్ర ఫర్నిచర్ వద్ద పూల సుబ్బయ్య కాలనీ వద్ద నికరంపల్లె పెద్ద నాగులవరం వద్ బస్సులు ఏర్పాటు చేశామని మిర్చి కోతలు అయిపోయిన వెంటనే మరల తిరిగి వారిని ఎక్కించుకొని గమ్యస్థానాలకు చేరుస్తామని డిపో మేనేజర్ తెలిపారు ఈ అవకాశాన్ని మార్కాపురంలో కార్మికుల మేస్త్రీలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు ఇంకా బస్సులు కావలసిన కార్మికులు మాకు తెలియపరిచినచో ఎన్ని బస్సులైనా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## లక్ష డప్పులు వేల గొంతులు భారీ ప్రదర్శన కు సంగీభవం

### సినీ గేయ రచయిత, ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ ఆధ్వర్యంలో భారీ రైలీ

జనవరి 19(త్రినేత్రం న్యూస్ )ధర్మసాగర్
ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు భారీ ప్రదర్శన,మహాసభ విజయవంతం చేయాలని ప్రజా కవి రచయిత మిట్టపల్లి సురేందర్, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్ కాసిపేట లింగయ్య కోరారు.హాజాజ% వర్గీకరణ అమలు కోసంహామందకృష్ణ మాదిగ జనవరి 20నహన్మకొండ లోని వెయ్యిహాస్తంబాల గుడి నుండి జరిగేహాసంఘీభావ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ముందస్తుగా ధర్మసాగర్ లో మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలోహాఆదివారంహాడప్పు కళాకారుల ప్రదర్శనతో భారీ రైలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా కవి రచయిత మిట్టపల్లి సురేందర్,హామాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, కాజీపేట లింగన్న మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు.వర్గీకరణ చివరి దశకు చేరుకోవడం జరిగిందని అన్నారు. న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. వర్గీకరణ అమలు కోసం హైదరాబాదులో జరుగు లక్ష డప్పులు వేయి గొంతుల వారి బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుండి హైదరాబాద్ తరలివచ్చి మన నినాదాన్ని వినిపించాలని కోరారుహా దానిని విజయవంతం చేయడంలో భాగంగా అన్ని వర్గాల సంఘీభావ రాలి నేడు జనవరి 20నహన్మకొండ లోని వెయ్యిహాస్తంబాల గుడి నుండి నక్కల గుట్ట వరకు ఉందన్నారు. దీనిని విజయవంతం చేయడానికి మాదిగ జర్నలిస్టుల ఫోరంఆధ్వర్యంలో భారీ ప్రదర్శనచేయడం జరిగింది. కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, జర్నలిస్టులు కొట్టే శ్రీనివాస్ కొట్టే లెనిన్ సుధాకర్ బొడ్డ కరియప్ప పప్పుల్ కుమార్ ,బొల్లెపాక రాజేష్ విజయ్ ఇమ్మడి సునీల్హాకొట్టె చార్లెస్ కర్ర రాజేశ్వర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట బిక్షపతిహాగంగారం శ్రీనివాస్ బొడ్డుహాశాంతి సాగర్ గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమ్మ వేణు బీసీ సంఘాల నాయకులు బొడ్డు ప్రభుదాస్ టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులుబొడ్డు కుమార్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, బొడ్డు వాసుదేవ్ ఎక్స్ జెడ్పిటిసి ,కూనూరు రాజు ఎక్స్ సర్పంచ్,కొలిపాక రమేష్ ఎక్స్ సర్పంచ్ ,రొండి రాజు ఎక్స్ ఎన్ పి టి సి,బొడ్డు ఇమ్మన్ బి ఆర్ ఎస్ మండల నాయకులు, బొడ్డు ప్రతాప్ టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, బొడ్డు ప్రభుదేవ్ బి ఆర్ ఎస్ మండల యూత్ నాయకులు, సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ,సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి,మాచర్ల బాబు మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు తదితరులు, పాల్గొన్నారు.




## చీమకుర్తి బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో గోబ్యాక్ అమిత్ షా




త్రినేత్రం న్యూస్. జనవరి 20:
భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా విజయవాడ పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం చీమకుర్తి బస్టాండ్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో గోబ్యాక్ అమిత్ షా, అమిత్ షా క్షమాపణలు చెప్పాలి నినాదాలతో నిరసన కార్యక్రమం చేశారు. సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్ ని అవమాన పరుస్తూ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని ఉల్లంగించడమే అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా ఎన్నికై రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల నాయకులు కె. చిన్నపరెడ్డి, టి. రామారావు,సి.హెచ్. కొండయ్య,ఎన్.శ్రీను,పి. ఓబుల్ రెడ్డి, శంకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌ని కలిసిన బిఆర్ఎస్ కార్మిక నేత కౌశిక హరి



హైదరాబాద్ త్రినేత్రం న్యూస్ ప్రతినిధితెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని కలిసి తన కూతురి వివాహానికి రావాలని శుభలేఖ ఇచ్చి ఆహ్వానించిన రామగుండం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక నేత కౌశిక హరి వారి సతీమణి కౌశిక లత మరియు కుటుంబ సభ్యులు ఆహ్వానం తెలిపారు.

## భారీ అగ్నిప్రమాదం

### భక్తుల ఆందోళన..!!



హైదరాబాద్- మహాకుంభ మేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన టెంట్ల వద్ద ఒక్క సా రిగా మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో, భక్తుల్లో ఆందోళన మొద లైంది. ఆందోళనతో భక్తులు అరుపులు.. పరుగులతో ఆ ప్రాంతం అంతా గందరగోళం గా మారింది. వెంటనే ఫైర్ సిబ్బంది అలర్ట్ అయ్యారు. మంటలను అదుపులోకి తెచ్చారు. పెద్ద సంఖ్యలో టెంట్లు దహనం అయ్యాయి. భక్తులు అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు ప్రకటించారు. కోట్లాది మంది భక్తులు తరలి వస్తున్న కుంభమేళాలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాగ్ రాజ్ లోని తులసి మార్గ్ సెక్టార్ 19 లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి టెంట్‌లో భో జనం వండుతుండగా మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇది అధికారికంగా ధృవీకరించలేదు. గ్యాస్ సిలిండర్లలో పేలుళ్ల సంభవించడంతో టెంట్లను మంటలు చుట్టుముట్టి పెద్ద ఎత్తున నల్లటి పొగతో ఎగసిపడ్డాయి. దాదాపుగా 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. ఒక్క సారిగా మంటలు ఎగిసిపడటంతో భక్తులు ఆందోళనకు గురయ్యారు. అయితే, ఎవరికీ ఎలాంటి నష్టమూ జరగలేదు. మహా కుంభ్ ఈ నెల 13న ప్రారంభమైన మహాకుంభ మేళా కు ప్రపంచ వ్యాప్తంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 8 కోట్ల మంది వరకు పుణ్యస్నానాలు చేసినట్లు తెలుస్తోంది. భక్తులకు ఎలాంటి అసౌక ర్యం లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసారు. భక్తులు, స్వామి జీల కోసం ప్రత్యేకంగా టెంట్లు కేటాయించారు. ప్రస్తుతం అక్కడే సిలిండర్ పేలుడుతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భక్తులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మంటలు అదుపులోకి వచ్చాయని జిల్లా అధికారులు ప్రకటించారు.

## పకృతి - పరిరక్షణ



ఎన్టీఆర్ జిల్లా: ( త్రినేత్రం న్యూస్) బీ ఇంచార్జ్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, విజయవాడలో పకృతి పరిరక్షణ అనే కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్, బిజెపి అగ్రనేత జాతీయ అధ్యక్షులు అమితాషా మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ పెరిగి పెద్దయి వృక్షాలుగా మారి ప్రాణం ఉన్న ప్రతి జీవికి ఆక్సిజన్ అందిస్తాయి అని అనడం జరిగింది. పకృతి చాలా విశాలం, విలువైనది అని అన్నారు. దాని నుండి వచ్చే ఏ మంచి అయినా ప్రాణం పోస్తుంది తప్ప హాని చేయదు హాని కొనియాడారు. గ్రామ, వార్డు స్థాయి నుండి దేశ స్థాయి వరకు పకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం పబ్లిక్ మీటింగ్ లో పాల్గొన్నారు.